


"**ఒరే,** గంగులూ!"

పెద్దరెడ్డి గాండ్రించాడు. లంకంత మిద్దె గుహలా ప్రతిధ్వనించింది. నున్నగా, నల్లగా, ఏనుగులా ఉన్న చేవ స్తంభాలు మోస్తున్న పాత కాలపు గచ్చు మిద్దె. ఆ మిద్దె పడసాల్లోకి వచ్చినాడు పెద్దరెడ్డి. పెద్దగానూ, వెడల్పుగానూ ఉండి పులి చర్మం పరిచిన పడక కుర్చీలో కూర్చున్నాడు. కొనలు పాము పడగల్లా పైకి లేచిన చడావుల్లోంచీ కాళ్ళు వెనక్కు తీసుకున్నాడు. వెండి పొన్ను కర్ర పక్కన పెట్టినాడు. ఆయనకు ఎదుట స్టూలు మీద మందు సీసా, గ్లాసు, పొగచుట్ట, అగ్గిపెట్టె వగైరా సరంజామా ఉంది. ఓ చుట్ట వెలిగించి బుర్ర మీసాలు దర్పంగా క్రడుతూ మళ్ళీ గంగుల్ని కేకవే సినాడు.

"ఒరే. గంగులుగా?"

"అప్పా. ఇధ్గో వస్తా ఉండా?"

గంగులు గొంతు ముందు వచ్చింది. మనిషి పిమ్మట వచ్చినాడు. పులిలాంటి పెద్దరెడ్డికి పంజాల్లాంటి పదుగురు భటు లున్నారు. ఆ పులికి తోకలాంటి వాడు గంగులు. నక్కలాంటి పర్మ సచివుడుకూడా. గంగులు చేతులు పిసుక్కుంటూ భయం భయంగా. ఒదిగి ఒదిగి వచ్చి కామందుల వారి కాళ్ళ కాడ కూచున్నాడు.

"ఎక్కడ చచ్చింటివిరా ఇందాకా!"

"ఇందాకా బతికే వచ్చా నప్పా! ఈ రేత్రికి కాయంగా సచ్చిపోతా."

"ఒరే. గంగులూ!"

"అప్పగోరూ!"

"ఏందిరా అట్లా కూస్తా ఉండావు? కడుపునిండా కుడితిగాని తాగొచ్చావా!"

"దానికేముందిలే, అప్పా! మీ కాళ్ళకాడ పడుండే వాణ్ణి."

"అప్పగోరూ! మీతో ఓ ఇనయం సెప్పేందుకు బయంగా ఉందప్పా."

"ఏ విషయంరా?"

"మనకు పెద్ద తొందరే వచ్చి పడిందప్పా."

"ఏం తొందర్రా! మనం కట్టించిన బ్రిడ్జి గాని రాత్రి వానకు కూలిపోయిందా!"

"అది అప్పుడే కూలిపోదులే, అప్పా."

"మన సారా బట్టీల్ని పోలీసోళ్ళు పట్టేశారా?"

"అహా! మన సారాబట్టీలమీద చెయ్యే సే గుండెలు ఈ ఇలాకాలో ఏ మొగోడి కుండాయప్పా!"

"ఇంకేందిరా నీ గొణుగుడు?"

"గొణుగుడు కాదప్పా! గొంతుకే వచ్చింది!"

"ఎవరి గొంతుకురా?"

"మన గొంతుకే నప్పా."

"ఛీ! నా కొడకా! నీతో నన్నూ కలుపుకుంటావ్రా"

"మీ కొస్తే నా కొచ్చినట్లే గదప్పా!"

"నంగినా కొడకా! నా కే మొచ్చిందిరా ఇప్పుడు?"

"పీకల మీద కొచ్చిందప్పా."

"ఒరే. కుడితిగా! ఇదేందో తెలుసా!"

"ఏలినవారి ఎడంకాలు, దొరా."

"ఎగిసి కడుపు మీద తన్నానంటే భళ్ళున కడవ కల్లూ కక్కుంటావు- నాయాలా."

"కడుపులో ఉండే రగస్యం కక్క లేకుండా ఉండా నప్పా?"

"కక్కురా. చస్తే ఈడ్చి పారేయిస్తా."

"జనంలో ఒకే గుసగుసలుగా ఉందప్పా."

"సక్కనా కొడకా— గుసగుస లేందిరా?"

"చెప్పేందుకు భయంగా ఉంది. నోరు ఆడటం లేదప్పా."

"ఆడుతుందిరా. మెడమీద నాలు గంటిస్తే అదే ఆడుతుంది."

"అప్పగోరూ!"

"మళ్ళీ అదే నణుగుడు! ఇంక నాకు కోప మొచ్చేస్తుంది. రోయ్!"

"అదేం చేస్తుంది! అమ్మగోర్ని సూస్తే దబుక్కున తగ్గిపోతుందిలేప్పా!"

"ఏరా- తాగొచ్చింది ఈత కల్లా, తాటి కల్లా?"

"ఏదో గతి కొచ్చాను లేప్పా! మీ నీడలో ఉండేవాణ్ణి. దాని క్కొదవేముంది? నిజంగా ఇప్పుడు ముప్పొచ్చిందప్పా."

"ఇంక తంతా రోయ్."

"బయంగా ఉందప్పా."

"అదిగో మళ్ళీ అదే పాట."

"అసలుకు ఇనయం ఏమంటే?"

"నీ ఇనయం ఏందో చెప్పి చావరా."

"ఈ రేతిరికి..."

"ఆఁ— ఈ రేతిరికి..."

"మన ఇంటి పైకి..."

"ఓహో! మన ఇంటి పైకి గూబ వచ్చి కూచుంటుందని ఆ శాస్త్రిగాడు కానీ చెప్పాడా? మొదట వాడి తోలు ఒలిపిస్తానని చెప్పు."

"అది కాదప్పా!"

"నంగినాకొడకా! మరేందో ఏడ్చి చావరా తొందరగా. ఆఁ...కానీ. ఈ రాత్రికి మన ఇంటిపైకి ఏమొస్తున్నదంట!"

"నాగసలేట్లు."

"నా గసలేట్లేందిరా. కొడకా?"

"వారే నప్పా. అందరూ అంటుండారే- సదూకున్నోళ్ళు...కుర్రోళ్ళు... అడవుల్లో ఉండి అప్పుడప్పుడు ఊర్లమీద పడి పెద్ద పెద్దోళ్ళ తలకాయలు కోసేసి. బాండ్లూ పత్రాలూ తగలబెట్టి. దుడ్డూ దసకం దోచుకొని పోతారని అంటారే- వారప్పా."

"ఎవర్రా? నక్సలేట్లా!"

"ఆఁ-అఁ-వారేనప్పా!"

"ఆఁ-వాళ్ళూ..."

"ఈ రేత్రి మనింటి పైకి వచ్చి పడతారంటప్పా."

"ఏమీ! ఈ రాత్రికి నక్సలైట్లు మనింటిమీద దాడి చేస్తా రంటున్నావా?"

"అవునప్పా. కూలోళ్ళూ. గుడి సెలోళ్ళూ ఒకే గుసగుసలుగా చెప్పుకుంటుండా రప్పా."

గంగులు మాటల్లోని నిజం పెద్దరెడ్డి బుర్రకు నిప్పులా చురుక్కున తగిలింది. మెరుపు తాకిడికి గుర్రైనట్లు భయంతో ఒళ్ళు జలదరించింది. కన్నుల్లో కంగారు- గుండెలో దడ పుట్టింది.

"ఆఁ-ఆఁ-నిజమా? నక్సలైట్లా! మన ఇంటిమీదికి... ఈ రాత్రికి... వస్తా రంటావా... నక్సలైట్లు?"

పెద్దరెడ్డి కుడిచేతిలోని పొగచుట్ట నేలకూలింది. ఎడం చేతిలోని సారా గ్లాసు గుండె పగిలింది. రెడ్డి తల ధప్పున వెనక్కు వాలింది. క్షణకాలం నిశ్శబ్దం.

కానీ, గోడకున్న గడియారం ఆగలేదు. నేలపడ్డ పొగచుట్ట ఆరలేదు. గంగులు గాభరా పడలేదు. నాలుగు నిమిషాలు నింపాదిగా నడిచాయి. అంతలో-

పల్టీ కొట్టిన రేసుగుర్రం చివుక్కున పైకి లేచినట్లు ఆ షాక్ నుండి పెద్దరెడ్డి తటాల్న తెప్పరిల్లుకున్నాడు. పైకి లేచి కూచున్నాడు. నోరంతా తెరచి ఓ గాపు నవ్వు నవ్వాడు.

గంగులు గబగబా కామందుల చేతికి చుట్ట అందించాడు. మందు నింపి గ్లాసు ముందు పెట్టాడు. చేత్తో కాళ్ళు పిసకసాగాడు.

"ఒరే. గంగులూ.!"

"అప్పగోరూ!"

"ఇదిఏ గడ్డరా?"

"పోతుగడ్డ కదప్పా!"

"మరి ఇది ఏందిరా?"

"పులి మీసం గదప్పా!"

"మన మెవర్రా?"

"ఈ ఇలాకాకే ఏలినవారు గదప్పా."

"మరి నక్క లొస్తాయంటే జడుసుకుంటావ్రా?"

"ఛహా! అదేం మాటప్పా? అన్నోణ్ణి నాలిక పీకెయ్యనూ!"

# 'ప్రహ్లోదా బ్రాందీ ప్రోడెక్టు'




ముంగర శంకరరాజు

"ఒరేయ్! మన వేలు కదిలి స్తే..."

"ఇలాకా హెూలు మొత్తం గజగజ లాడదూ?"

"మన దెబ్బ అంటేరా?"

"కలకటేరు కారెక్కి కాలికి బుద్ధి సెప్పడూ!"

"మన మాటంటే..."

"మంత్రులు కాకుల్లా మన ముందు వాల్రూ?"

"ఒరే, తాబేలుగా!"

"అప్పా!"

"ఏదీ నీ మొగమిట్లా దగ్గరికి తే."

"ఎందుకప్పా?"

"కేకరించి, 'థూ' అని మొగంమీద ఉమ్మేయడానికి."

"మీ నోటి కడ్డమా దొరా?"

"ఛీ! పెట్టనాయాలా! ఎట్లా పుట్టావురా!"

"మీకు ఎనకోణ్ణే గదప్పా!"

"లేకుంటే అర కాను చెయ్యని అల్లాటప్పాగాళ్ళు వస్తారంటే నేను జడుసుకున్నా ననుకుంటివిరా!"

"వాళ్ళు కానులకే వస్తారం టప్పా!"

"వాళ్ళు గింజుకొని చచ్చినా చిల్లిగవ్వ ఇవ్వనని చెప్పు."

"ఊకుంటే కాలుస్తా రంటప్పా."

"మళ్ళీ అదే పెట్టకూత! ముందు నిన్ను కాల్చేస్తారోయ్!"

"మీ కాళ్ళకాడే పడి పోతానప్పా."

"సరే, ఇంతకూ వాళ్ళెప్పు డొస్తారో తెలుసుకున్నావా?"

"ఈ రేత్రికే వస్తారంటప్పా."

"ఖండితంగా తెలుసుకున్నావా?"

"నలుగురి నోటా ఖరా ఖండిగా విన్నా నప్పా."

"అయితే, కుందేళ్ళు నేరుగా మన ఇంటికే వస్తాయంటావు."

"తోడేళ్ళ మాదిరి గుంపుగా వస్తారంటప్పా!"

"రానీ- గోతిలో కట్టగా పడి చస్తారు."

"అయితే, లోతుగా గొయ్యి తవ్వమంటారా?"

"ఇంక కొరడా దెబ్బలు తింటావురోయ్. నోర్మూసుకొని నే చెప్పేది విను. ఒళ్ళు దగ్గర పెట్టుకొని చక్కగా విను. విన్నట్లు చెయ్."

"బుద్ధిగా వింటా. సెప్పండి, దొరా."

"ఇప్పుడే మన గ్రామంలో ఇంటింటికి వెళ్ళు. వెళ్ళి నేను చెప్పినట్టుగా చెప్పిరా."

"ఏమని సెప్పిరాను, దొరా!"

"ఈ రాత్రికి ఇంటికో మనిషి వచ్చి మన ఇంటికి కావలా ఉండాలని."

"చిటికెలో చెప్పొస్తాను, దొరా."

"కర్రలూ, గొడ్డళ్ళూ ఇచ్చి వార్ని మన ఇంటి చుట్టూ నిలబెట్టించు."

"బార కొకణ్ణి నిలబెట్టిస్తా నప్పా."

"ప్రతివాడు రాత్రంతా మేలుకొనే ఉండాల. తాగినా, తూగినా తోలు ఒల్చేస్తానని చెప్పు."

"సిత్తం, దొరా. అట్లాగే."

"గొలుసులు విప్పి మన కుక్కల్ని వదలి పెట్టు."

"పెడ్తానప్పా."

"ఆ జాగిలాలు మన ఇంటి చుట్టూ పారా తిరుగుతూ ఉండాలె."

"భౌం-భౌం అంటూ తిరుగుతుంటా యప్పా."

"పోతే, మన ఇంటికి ముందూ, వెనకా, వక్కలా తలుపులు అన్నీ మూయించి వాటికి గట్టిగా గడెలు పెట్టించు."

"బద్రంగా పెట్టిస్తా నప్పా."

"చీమ దూరను కూడా సందు ఉండకూడదు."

"కొనకు కాకిని కూడా వాలనివ్వను, దొరా."

"మేడపైన ఎత్తుగా ఒక నిలువు కొయ్య నాటించు. దానికి నన్నూరు క్యాండెలు బల్బు వేలాడగట్టు. దాని వెలుతురుకు ఇంటి చుట్టూ పట్టపగల్లా ఉండాలె."

"పిండి ఆరబోసి నట్లుంటుందప్పా."

"చెప్పేది ఒక్కోటీ ఒళ్ళు దగ్గర పెట్టుకొని వింటుండావా?"

"ఇంటుండా నప్పా."

"సరే, ఇప్పుడు మన దగ్గర తుపాకు లెన్నున్నయ్?"

"నద్యా ఈడ అయిదున్నా యప్పా."

"ఒకటి నాకూ, ఒకటి మీ యమ్మకూ, ఒకటి పుల్లన్నకూ, మరోటి పీరుసాబుకూ ఇవ్వు. పోతే ఇంకోటి..."

"ఇంకోటి నే పట్టుకుంటా నప్పా."

"సరే, అట్లాగే పట్టుకో. ఆ(—పోతే..."

"సెప్పండి, దొరా."

"మన బాండ్లూ, పత్రాలూ, బంగారం ఎక్కడున్నాయో తెలుసా?"

"తెలుసప్పా! పెద్ద బీరువాలో ఉండాయి."

"ఆ(- కరెక్టుగా చెప్పావ్. ఆ పెద్ద బీరువాని మేడమీదకు చేర్పించు."

"ఛనంలో చేర్పిస్తా నప్పా."

"అక్కడే మేడమీద బీరువా వక్కనే నాకు ఓ కుర్చీ వేయించు. కుర్చీ దగ్గర తుపాకి పెట్టు. పెద్ద టార్చి లైటు ఉంచు. ఇంకా..."

"ఇంకా సీసా, గ్లాసూ, సిగరెట్లూ, అగ్గిపెట్టే అన్నీ పెట్టిస్తా నప్పా."

"ఒరే, కుడితిగా! ఇప్పుడు మన ప్లాను ఎట్లాగుందిరా?"

"చెప్పం డప్పగోరూ."

"మొదట కంచెరా. కంచె దాటుకున్నారా! వక్కన్నే ఉన్న వల్లో వడతార్రు. వలగూడా తప్పించుకున్నారా! గోతిలో వడటం ఖాయం. గొయ్యి కూడా దాటుకున్నారా? తుపాకి గుండు 'ఠా రు'మంటుంది. కుప్పగా కూలిపోతారు. అంతే."

"బలే భేముగ్గా ఉందప్పా

"ఇప్పుడు నీ బుర్ర కెక్కిందిరా?"

"బాగా ఎక్కిందప్పా."

"ఏందిరా ఎక్కింది? కైపా!"

"కాదప్పా.తమరు వే సిన పతకం."

"ఎట్లాగుందో చెప్పు చూద్దాం."

"తమరి పతకం బారతంలో పదమయ్యూఖంలా పకడ్బందీగా ఉందప్పా."

"ఆ(- కరెక్ట్! పద్మవ్యూహంలా ఉంది. ఆ వ్యూహంలో మొగసాల సైంధవునిలా నువ్వు నిలబడి ఉంటావురో."

"తెలి సిం దప్పగోరూ!"

"ఏమి తెలుసుకున్నావో ఓ సారి చెప్పి చావు."

"మన ఇంటి చుట్టూ ప్రహరీ గోడకు వెలువలగా ఊరి జనం కావలా కాస్తుంటారు."

"కాస్తుంటారు. పిమ్మట..."

"గోడకు లోతట్టు కుక్కలు తిరుగుతుంటయ్."

"సరే, ఆ పైనా?"

"తల వాకిటి కాడ తుపాకి పట్టుకొని పీరుసాబు నిలబడి ఉంటాడు."

"నువ్వూ..."

"నేను మేడ మెట్ల ముందు నాటు తుపాకితో నిలబడి ఉంటాను."

"ఉంటావు. ఊ(- ఇంకా..."

"మేడమీద బీరువా. దాని దగ్గర తుపాకి. తూటాలు. మందు సరంజామాతో తమ రుంటారు."

"భేష్! మన ప్లాను చక్కగా గ్రహించావు. ఇంక మన వేట చక్కగా పారినట్లే. అర్భకులు అగ్గితో చెరలాటానికి వస్తారా? ఈ నాటితో తమ అంతు తేల్చుకుంటారు. పులికోన పెద్దవెంకటరెడ్డి వంజాల్లో నలిగి నాశనమైపోతారు. ఒరే, గంగులూ!"

"అప్పా."

"ఈ పూటకు నీకు ఈత కల్లా,ఇప్ప సారానా?"

"ఏలిన వారి దయ. ఈ రేత్రికి రెండూ నప్పా."

"సరే, అట్లాగే మునిగి చావు. కానీ, రాత్రికి బాగా చురుగ్గా హుషారుగా ఉండాలి రోయ్."

"ఛహా! దొరవారు సొంతంగా సెప్పాలా! ఈ రేత్రికి మన ఇంటిమీద ఈగను వాలనిస్తానా? చూస్కోండి,దొరా,మన తడాఖా."

"సరే,గంగులూ! ఇప్పటికే ఏడు గంటలు కావ

